# 7

## సంఘము :

# దానిలో చేరవలెనా?

ప్రశ్న

1. **సంఘంలో చేరడాన్ని గూర్చి క్రొత్త నిబంధనలో ఒక ఆజ్ఞగాని, ఉదాహరణగాని ఉందా?**
    - ఎ. అలాగైతే, ఎక్కడ? లేనట్టయితే, ఒకడు లేఖనానుసారంగా సంఘంలో చేరగలడా?
    - బి. ఒకడు ప్రభువును ఎలా ఎరుగుతాడు (1 యోహాను 2:3, 4)?
    - సి. ఉదాహరణలోని ఉద్దేశమేమి (1 పేతురు 2:21)? ఎంతవరకు వాటిని అనుకరించవలసి ఉంటుంది (1 కొరింథీ. 4:6ఎ, బి)?
    - డి. మాదిరివలన గాని ఆజ్ఞవలన గాని సంఘంలో చేరగలమా?
2. **"శిష్యులతో కలిసికొన యత్నము చేసెను" అనే పౌలు కోర్కెను వివరించు (అపొ. 9:26)?**
    - ఎ. పౌలు యెరూషలేము సంఘంలో చేరాలనుకున్నాడా?
    - బి. సంఘ సభ్యుడుగా పౌలు ఎప్పుడయ్యాడు (అపొ. 22:16; 1 కొరింథీ. 12:13)?
    - సి. అప్పటికి ఎంత కాలంగా పౌలు సువార్త ప్రకటిస్తున్నాడు (గలతీ. 1:17, 18)?
3. **"చేరుట" అనే పదం క్రొత్త నిబంధనలో పదకొండు సార్లు ఉపయోగింపబడింది (మత్తయి 19:6; మార్కు 10:9; లూకా 15:15; అపొ. 5:13, 36; 8:29; 9:26; 18:7; 1 కొరింథీ. 6:16, 17; ఎఫెసీ. 5:31). ఈ లేఖన భాగాల్లో ఎక్కడను సంఘంలో చేరడాన్ని గూర్చి సూచింపబడలేదు.**

సంఘ సభ్యత్వము దైవికమైన హక్కైయున్నది

1. **సంఘానికి చేర్చేదెవరు (అపొ. 2:41, 47)?** దేవుడు ఈ ప్రజలను సంఘంలో **చేర్చింది ఎప్పుడు (అపొ. 2:38, 41, 47)?**
2. **శరీరంలోని అవయవాలుగా పెట్టేదెవరు (1 కొరింథీ. 12:18)?**
    - ఎ. అయితే శరీరమంటే ఏమి (1 కొరింథీ. 12:27; కొలస్సీ. 1:18)?
    - బి. కొరింథీయులను దేవుడు ఎప్పుడు శరీరంలో ఉంచాడు (1 కొరింథీ. 12:13)?

సి. శిక్షింపబడినవారినందరిని సంఘంలో చేర్చేదెవరు (అపో. 2:41, 47బి)? ఒకడు చేర్చబడిన తరువాత, మరోదానిలో అతడు చేరగోరితే ఏమౌతుంది (మత్తయి 15:13)?

## రక్షింపబడిన వారెల్లరికి సభ్యత్వాన్ని దేవుడే అనుగ్రహిస్తాడు

1. **"సంఘమంటే" అర్థమేమి?** "పిలువబడినవారు."
   సువార్తవలన ఒకడు వెలుపలికి పిలువబడినప్పుడు, అతడేమైయుంటాడు (2 థెస్స. 2:14; 1:1)?
2. **అందరు విమోచింపబడింది ఎవరియందు (ఎఫెసీ. 1:7; కొలస్సీ. 1:14)?**
   - ఎ. ఒకడు ఎప్పుడు విమోచింపబడతాడు (గలతీ. 3:26, 27)?
   - బి. బాప్తిస్మం పొందినవారికి దేవుడు ఏమి చేస్తాడు (అపో. 2:41, 47)? విమోచింపబడినవారందరు సంఘ సభ్యులేనా?
3. **ఎవరియందు మనము సమాధానపరచబడ్డాం (2 కొరింథీ. 5:18)?**
   - ఎ. యూదులను అన్యజనులను దేవుడు దేనియందు సమాధానపరచాడు (ఎఫెసీ. 2:15, 16)?
   - బి. అయితే క్రీస్తు శరీరము ఏమైయుంది (ఎఫెసీ. 1:22, 23; కొలస్సీ. 1:18)?
   - సి. అందరు క్రీస్తు శరీరంలోనికి వచ్చేది ఎలా (1 కొరింథీ. 12:13)? అప్పుడు, సమాధానపరచబడినవారందరు సంఘ సభ్యులు కారా?
4. **దేవుని మందిరమేది (1 తిమోతి 3:15)?**
   - ఎ. అపో. 16:31, 32; 1 కొరింథీ. 1:16; హెబ్రీ. 11:7లో "ఇంటివారు" అంటే అర్థమేమి?
   - బి. అప్పుడు, 1 తిమోతి 3:15లో "దేవుని యిల్లంటే" అర్థమేమి?
   - సి. తన కుటుంబానికి, "గృహానికి" వెలుపట దేవునికి పిల్లలెవరైనా ఉంటారా?
   - డి. సంఘము కుటుంబమై యున్నందున, రక్షింపబడినవారందరు ఆ కుటుంబములో లేరా? దీన్నిబట్టి రక్షింపబడినవారందరు సంఘమై యుండలేదా?
   - ఇ. శరీర సంబంధమైన కుటుంబములో ఒకడు "చేరతాడా," లేక అతనికి జన్మ హక్కు ఉంటుందా?
   - ఎఫ్. ఒకడు దేవుని కుటుంబంలోనికి ఎప్పుడు జన్మిస్తాడు (యోహాను 3:5)?
   - జి. దేవుని కుటుంబమైన సంఘంలో, ఒకడు ఎప్పుడు సభ్యుడైయుంటాడు?

## ప్రాముఖ్యమైన ప్రశ్న

1. **పెంతెకొస్తు దినమున ప్రజలు తెలిసికోగోరింది ఏమి (అపో. 2:37)?**
   - ఎ. రక్షింపబడటానికి ఏమి చేయాలని వారు చెప్పబడ్డారు (అపో. 2:38)?
   - బి. సంఘంలో చేరుడని వారు ఎందుకు చెప్పబడలేదు (అపో. 2:41, 47)?
2. **పశ్చాత్తాపపడిన సౌలు ప్రభువైన యేసును ఏమి అడిగాడు (అపో. 9:6)?**

ఎ. అతని ప్రశ్నకు యివ్వబడిన జవాబేమి (అపొ. 9:6, 18; 22:16)?

బి. సంఘంలో చేరమని అతడు ఎందుకు చెప్పబడలేదు (అపొ. 2:41, 47)?

3. **చెరసాల నాయకుడు ఏమని అడిగాడు? అతడు ఏమి చేయాలని చెప్పబడ్డాడు (అపొ. 16:30–34)**? అతని విధేయత అతనిని ఏ సభ్యునిగా చేసింది (ఫిలిప్పీ. 1:1; 4:15)?

4. **గనుక, తీర్చబడవలసిన ప్రాముఖ్యమైన ప్రశ్న ఏది (అపొ. 16:30)**?